**డా॥ నళిని**

ప్రజా ఉద్యమాలు - నాటకాలలో స్త్రీల భాగస్వామ్యం

పత్ర సమర్పణ - చర్చ

**తెలుగు నాటకాలు ప్రతిఫలించిన స్త్రీల సమస్యలు**

నిర్వహణ

**సి. సత్యవాణి**

(హెచ్.ఒ.డి., ఆంగ్ల విభాగం, శ్రీ వై.యన్. కళాశాల)

## రెండవ సదస్సు

**25-1-2011 మ॥ 2.30 - 4.30 ని॥ల వరకు**

అధ్యక్షత

**జాజుల గౌరి**

కార్యదర్శి, ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక

పత్ర సమర్పకులు

**రత్నమాల**

మహిళా ఉద్యమాలు - నాటకాలలో స్త్రీల భాగస్వామ్యం

**అత్తలూరి విజయలక్ష్మి**

స్త్రీలు వ్రాసిన నాటకాలు

పత్ర సమర్పణ - చర్చ

**తెలుగు నాటకాలు ప్రతిఫలించిన స్త్రీల సమస్యలు**

నిర్వహణ

**డా॥ కె.వి.ఆర్.బి. వరలక్ష్మి**

(సంస్కృత విభాగం, శ్రీ వై.యన్. కాళాశాల)

## ముగింపు సదస్సు

**25-1-2011 సాయంత్రం 5 గం॥లకు**

అధ్యక్షత

**శ్రీ జి.వి.కె. రామారావు**

వైస్ ప్రెసిడెంట్, శ్రీ వై.యన్. కళాశాల

ప్ర.ర.వే. ప్రతినిధి

**ప్రొఫెసర్. కె. కాత్యాయని**

ప్రధాన కార్యదర్శి, ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక
(తెలుగు విభాగం, కాకతీయ విశ్వవిద్యాలయం)

ముఖ్య అతిథి

**కె. లలిత,** (అన్వేషి, యుగాంతర్)

విశిష్ట అతిథులు

**సురభి ప్రభావతి,** రంగస్థల నటి
**కె. రాజ్యం,** రంగస్థల నటి

గౌరవ అతిథి

**శ్రీ అందే బాపన్న**

కరస్పాండెంట్, శ్రీ వై.యన్. డిగ్రీ కళాశాల

సమీక్ష

**పి. రాజ్యలక్ష్మి**

(ప్ర.ర.వే.)

సాంస్కృతిక కార్యక్రమాలు

**డా॥ రేణుక** (నాటకం)

**26-1-2011 ఉదయం 10 గం॥లకు**

**ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక సర్వసభ్య సమావేశం**

**మధ్యాహ్నం 2 గం॥లకు**

**క్షేత్ర పర్యటన : నరసాపురం లేసు పరిశ్రమ - స్త్రీల పాత్ర - అధ్యయనం**

# ఆహ్వానము

**శ్రీ వై.యన్. కళాశాల (అటానమస్)**

ఎక్రిడిటెడ్ బై నాక్ విత్ 'ఎ' గ్రేడ్ విత్ ఎ సిజిపిఎ ఆఫ్ 3.40
రికగ్నైజ్డ్ బై యుజిసి యాజ్ 'కాలేజ్ విత్ పొటెన్షియల్ ఫర్ ఎక్సలెన్స్'

నర్సాపురం - 534 275, ప॥గో॥జిల్లా

# తెలుగు నాటకసాహిత్యం - స్త్రీలు

## ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక

## ప్రథమ వార్షిక సదస్సు



**2011 జనవరి 25,26**

వేదిక : పి.జి. సెమినార్‌హాల్

నిర్వహణ

**మహిళా సాధికారిత విభాగము**

**శ్రీ వై.యన్. కళాశాల (అటానమస్)**

పవిత్ర వశిష్ట గోదావరీ తీరాన విశిష్ఠ విద్యలకెల్ల నిలయమై వెలసినది శ్రీ యఱ్ఱమిల్లి నారాయణమూర్తి కళాశాల. ఈ కళాశాల 1949 సం॥లో స్థాపించబడి 60 వసంతములను పూర్తి గావించుకుని సకల కళలకు నిలయమై ఆంధ్ర విశ్వవిద్యాలయ పరిధిలోనున్న కళాశాలలో అత్యుత్తమమైనదిగా విరాజిల్లుచు విద్యాకుసుమాలను వికసింపచేస్తూ కీర్తి సుగంధాలను గుభాళింపచేయుచున్నది. 1956 సం॥లో డిగ్రీ కళాశాలగాను 1989-90 సం॥లో పి.జి. కళాశాలగాను ఉన్నతస్థాయిని పొందియున్నది. 2007 సం॥లో బి.యిడి. కళాశాల ప్రారంభించబడినది. ఈవిధంగా యఱ్ఱమిల్లి వారిచే నాటబడిన విద్యాలత చినమిల్లివారి సారధ్యంలో కాలానుగుణంగా ఎన్నో వినూత్న శాఖలతో విరాజిల్లుచున్నది.

విలువలకు వన్నె తెస్తూ 'నాక్' వారిచే ద్వితీయ పర్యాయము 2010లో 'ఎ' గ్రేడ్ (సిజిపిఎ 3.40) ను పొందినది. మరియు యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ వారిచే 'కాలేజ్ విత్ పొటన్షియల్ ఫర్ ఎక్సలెన్స్'గా ఎంపిక కాబడినది.

స్త్రీ పురోభివృద్ధికై కళాశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేయడిన మహిళా సాధికారిత విభాగము ద్వారా వివిధ కార్యక్రమాలు చేపట్టి సమాజంలో మహిళల విద్య, ఆర్థిక, సామాజిక ఉన్నతికి కృషి చేయుచున్నారు.

ప్రపంచవ్యాప్తంగా స్త్రీలపై అమలవుతున్న అనేక రకాల అణచివేతలకూ, వివక్షలకూ తెలుగు సమాజం భిన్నంకాదు. ప్రభుత్వం ఎన్ని చట్టాలు చేసినా, సమాజం ఎన్ని సంస్కరణలు చేపట్టినా స్త్రీల సమస్యలు తగ్గలేదు సరికదా, వివక్ష కొత్త రూపాలలో దాడిచేస్తోంది. ఈ నేపథ్యంలో సామాజిక మహిళా ఉ ద్యమాలతోపాటు సాహిత్య ఉద్యమ రూపమయిన స్త్రీ వాదం కూడా ప్రత్యేక దృష్టితో ఈ సమస్యల పట్ల కృషి చేయ్యాలని చాలా మంది రచయిత్రులు భావిస్తున్నారు.

పితృస్వామిక సమాజాన్నీ, స్త్రీలను నియంత్రించే అనేక కారణాలను బలంగా నిలదీసిన స్త్రీ వాదం నేడు దళిత, మైనార్టీ, బిసి, అదివాసీ, ప్రాంతీయ స్త్రీ అస్తిత్వాలను జీర్ణించుకుని వైవిధ్యభరితంగా మారింది.

ఈ నేపథ్యంలో రచయిత్రులు తమ భిన్నత్వాన్ని పరస్పరం గౌరవించుకుంటూ జెండర్ ప్రాతిపదిక ఉమ్మడిసూత్రంగా స్త్రీల సాహిత్యాన్ని సామాజిక ఉద్యమాలతో సమన్వయం చేయడం కోసం **'మనలో మనం'** రచయిత్రుల ఉమ్మడి వేదిక ఏర్పడింది.

ఈ వేదిక సంవత్సరంలోగా పూర్తిస్థాయి నిర్మాణాన్ని ఏర్పరుచుకోవాలనీ, ఈలోపు రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాల సౌజన్యంతో ప్రాంతాలవారీగా స్త్రీల సాహిత్య విమర్శను సమగ్రం చేయాలని భావించింది.

**మనలో మనం** రచయిత్రుల వేదిక 2009 జనవరి 11వ తేదీన విశాఖపట్నంలో తాత్కాలిక నిర్మాణాన్ని పొందింది. 2009 మార్చి 21, 22 తేదీల్లో వరంగల్ మహిళా అధ్యయన కేంద్రం, కాకతీయ విశ్వవిద్యాలయం, **'మనలో మనం'** సంయుక్త ఆధ్వర్యంలో 'తెలంగాణా, 'దళిత సాహిత్యంపై సదస్సు జరిగింది.

2009 జూన్ 27, 28 తేదీలలో కడపలో యోగివేమన విశ్వవిద్యాలయం, మనంలో మనం సంయుక్తంగా 'రాయలసీమ, ముస్లిమ్ మైనార్టీ స్త్రీలసాహిత్యం'పై సదస్సు నిర్వహించాయి.

2009 నవంబరు 15, 16 తేదీలలో గుంటూరులో మహిళ అధ్యయన కేంద్రం, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, **'మనలో మనం'** కలిసి కోస్తాంధ్ర, బిసి, క్రైస్తవ మైనార్టీ స్త్రీల సాహిత్యంపై సదస్సు నిర్వహించాయి. చివరి ప్రాంతీయ సదస్సు విశాఖపట్నంలో మహిళ అధ్యయన కేంద్రం, ఆంధ్ర విశ్వవిద్యాలయం, 'మనలో మనం' రచయిత్రుల ఉమ్మడివేదిక సంయుక్త ఆధ్వర్యంలో 'ఉత్తరాంధ్ర, అదివాసీ స్త్రీల సాహిత్యం'పై రాష్ట్రస్థాయి సదస్సు డా॥ దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ మహిళ అధ్యయన కేంద్రం, ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నంలో జరిగింది.

ఆ సదస్సులో **'మనలో మనం'** రచయిత్రుల ఉమ్మడి వేదిక **'ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక'**గా రూపొందినది. **ప్రజ్వాస్వామిక రచయిత్రుల వేదిక యొక్క ప్రథమ వార్షిక సమావేశము** శ్రీ వై.యన్. కళాశాల ప్రాంగణమున నిర్వహింపబడుచున్నది.

- ❖ సదస్సులో పాల్గొనే రచయిత్రులందరికీ రెండురోజులపాటు భోజన, వసతి సదుపాయాలు కల్పించబడతాయి.
- ❖ రచయిత్రులు తమ ప్రయాణ వివరాలను వారం ముందుగా తెలుపగలరు.

<u>వివరాలకు నిర్వాహకులను సంప్రదించగలరు</u>

**యస్.యం. మహేశ్వరి**
కన్వీనర్, మహిళా సాధికారిత విభాగము
శ్రీ వై.యన్. కళాశాల,
సెల్ : 9949092581

**డా॥ సమతారోషిణి**
ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక ప్రతినిధి
హైదరాబాద్
సెల్ : 9347031764

## ప్రారంభ సమావేశం

**25-1-2011 ఉ॥10 గం॥ నుండి 11.30 ని॥ల వరకు**

అధ్యక్షత
**శ్రీ సోమేపల్లి వెంకట సుబ్బయ్య,** ఆర్.డి.ఓ.
ఎక్స్ అఫిషియో ప్రెసిడెంట్, శ్రీ వై.యన్. కళాశాల

ప్ర.ర.వే. ప్రతినిధి
**డా॥ చల్లపల్లి స్వరూపరాణి**
అధ్యక్షురాలు, ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక
(బౌద్ధ అధ్యయనాల విభాగం, నాగార్జున విశ్వవిద్యాలయం)

ముఖ్య అతిథి
**కాకరాల,** నటుడు, విమర్శకుడు

విశిష్ట అతిథులు
**సురభి జమునారాయలు,** రంగస్థల నటి
**వసంత్ కన్నాభిరాన్ (అస్మిత)**

గౌరవ అతిథులు
**డా॥ చినమిల్లి సత్యనారాయణరావు**
సెక్రటరీ & కరస్పాండెంట్, శ్రీ వై.యన్. కళాశాల
**డా॥ యం.వి.ఆర్.కె. నరసింహాచార్యులు**
ప్రిన్సిపాల్, శ్రీ వై.యన్. కళాశాల

సమీక్ష
**డా॥ సమతారోషిణి** (ప్ర.ర.వే.)

వందన సమర్పణ
**జి.గ్రేస్**
(ఎమ్.బి.ఏ విభాగము - వై.యన్.కళాశాల)

## మొదటి సదస్సు

**25-1-2011 ఉ॥ గం. 11.45 - 1.30 ని.ల వరకు**

అధ్యక్షత
**కె. మల్లీశ్వరి**
కార్యదర్శి, ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక

పత్ర సమర్పకులు
**డా॥ రేణుక**
తెలుగు నాటక ప్రయోగం స్త్రీల భాగస్వామ్యం